విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘం నిర్ణయము కొరకు ది.18-08-2020న

**మంగళవారం ఉదయం గం.11-00 లకు** ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అం**శములు**

1/62- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల 64 డివిజన్లలో 163 ప్రాంతాలలో 373 కాంపక్టర్ బిన్స్ కలవు. డివిజన్లలో ఉత్పత్తి అగు వ్యర్థాలకు అనుగుణముగా కాంపక్టర్ బిన్స్ సరిపడా లేనందున, ప్రతి ఇంటింటి నుండి సేకరించిన వ్యర్థాలకు ఉన్న కాంపక్టర్ బిన్స్ సరిపోవడం లేదు. ఈ కారణముతో ఇంటింటి నుండి వ్యర్థాల సేకరణ ప్రక్రియ సకాలములో జరుగుటలేదని క్రొత్త 81 కాంపక్టర్ బిన్స్ అవసరమని సంబంధిత డివిజన్ శానిటరీ ఇన్స్పెక్టర్లు సర్కిల్ AMOH గార్లు రిక్వైర్మెంట్ ఇచ్చియున్నారు.

కావున డివిజన్ శానిటరీ ఇన్స్పెక్టర్లు మరియు AMOH-1,2,3 & 4 గార్ల రిక్వైర్మెంట్ ప్రకారము వ్యర్థాల సేకరణ ప్రక్రియ సకాలములో జరుగుటకు క్రొత్త 81 కాంపక్టర్ బిన్స్ ఏర్పాటు చేయుటకుఅంచనా తయారు చేయడమైనది. అంచనాలు విలువ రూ.29,25,000/-లుగా వచ్చియున్నది.

కావున విజయవాడ నగరపాలక సంస్థ లోని 64 డివిజన్లలో శానిటేషన్ పూర్తి స్థాయిలో ప్రతి ఇంటి నుండి వ్యర్థాల/చెత్తను సేకరించుటకు 81 కాంపక్టర్ బిన్స్ అంచనా వ్యయమును రూ.29.25 లక్షలు పరిపాలన ఆమోదము,సదరు పనిని టెండర్ పిలుచుటకుమరియుసదరు ఖర్చునుpurchase of Conservancy Articles / నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి పొందుటకు గాను అనుమతిని కోరుతూ స్థాయి సంఘము వారి ఆమోదము కొరకు వ్రాసిన ఆఫీసు సూచన సమర్పించడమైనది.

(Rc.F1-112098/2020)

2/63- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల 64 డివిజన్లలో 83 ప్రాంతాలలో 127 డంపర్ బిన్స్ కలవు. డివిజన్లలో ఉత్పత్తి అగు వ్యర్థాలకు అనుగుణముగా డంపర్ బిన్స్ సరిపడా లేనందున, ప్రతి ఇంటింటి నుండి సేకరించిన వ్యర్థాలకు ఉన్న డంపర్ బిన్స్ సరిపోవడం లేదు. ఈ కారణముతో ఇంటింటి నుండి వ్యర్థాల సేకరణ ప్రక్రియ సకాలములో జరుగుటలేదని క్రొత్త 39 డంపర్ బిన్స్ అవసరమని సంబంధిత డివిజన్ శానిటరీ ఇన్స్పెక్టర్లు సర్కిల్ AMOH గార్లు రిక్వైర్మెంట్ ఇచ్చియున్నారు.

కావున డివిజన్ శానిటరీ ఇన్స్పెక్టర్లు మరియు AMOH-1,2,3 & 4 గార్ల రిక్వైర్మెంట్ ప్రకారము వ్యర్థాల సేకరణ ప్రక్రియ సకాలములో జరుగుటకు క్రొత్త 39 కాంపక్టర్ బిన్స్ ఏర్పాటు చేయుటకు అంచనా తయారుచేయడమైనది. అంచనాలు విలువ రూ.21,13,000/-లుగా వచ్చియున్నది.

కావున విజయవాడ నగరపాలక సంస్థ లోని 64 డివిజన్లలో శానిటేషన్ పూర్తి స్థాయిలో ప్రతి ఇంటి నుండి వ్యర్ధాల/చెత్తను సేకరించుటకు 39 డంపర్ బిన్స్ అంచనా వ్యయమును రూ.21.13 లక్షలు పరిపాలన ఆమోదము,సదరు పనిని టెండర్ పిలుచుటకుమరియు సదరు ఖర్చును purchase of Conservancy Articles / నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి పొందుటకు గాను అనుమతిని కొరుతూ స్థాయి సంఘుము వారి ఆమోదము కొరకు వ్రాసిన ఆఫీసు సూచన సమర్పించడమైనది.

(Rc.F1-112097/2020)

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు

జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు: అందరు అధికారులకు,

,, కమీషనరు గారి టేబుల్ నకు,

,, నోటీసు బోర్డునకు.

**పుర పరిపాలనా శాఖ**

నుండి:

శ్రీ జి.చంద్రయ్య, బి.ఏ.,

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ,

విజయవాడ.

టు:

మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,

నగరపాలక సంస్థ, విజయవాడ

మరియు జిల్లా కలెక్టర్,

కృష్ణా, వారికి.

**తేది.**18-08-2020

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.18-08-2020 మంగళవారం ఉదయం గం.11-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: అందరు అధికారులకు మరియు

అందరు సూపరింటెండెంటులకు,

,, కమీషనరు గారి టేబుల్ నకు.

**ది.18-08-2020 మంగళవారం ఉదయం గం.11-00 లకు జరిగిన**

**స్థాయీ సంఘం వారి సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/62 | ఆమోదించడమైనది. |
| 2/63 | ఆమోదించడమైనది. |

సం./-ఎ.ఎండి.ఇంతియాజ్,

ప్రత్యేక అధికారి,

విజయవాడ నగరపాలక సంస్థ,

మరియు జిల్లా కలెక్టర్, కృష్ణా.

//నకలు//

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.